TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక




సంపుటి : 3 | సంచిక : 242 | ఆదివారం 23 డిసెంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper



# జగన్ మొండి

- మొండితనం, పట్టుదల ఆయన సొంతం
- తండ్రి మరణం తర్వాత ఆటుపోట్లు చవిచూసిన యువనేత
- నాలుగు పదుల వయస్సులోనే సొంతంగా పార్టీ స్థాపన
- రాజకీయ ఉద్ధండులను సైతం ఢీకొని నిలిచిన ధీరత్వం
- మాట మీద నిలబడే మంచి మనిషి..
- ఆ కచ్చితత్వం వల్లే గత ఎన్నికల్లో ఓటమి..
- అయినా చలించలేదు.. మళ్లీ పోరుబాటకు సిద్ధమే
- నేడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం పుట్టిన రోజు జరుపుకొంటున్నారు. 1972, డిసెంబర్ 21న ఆయన వైఎస్సార్, విజయమ్మ దంపతులకు జన్మించారు. వైఎస్ జగన్‌ను దగ్గరగా చూసిన వాళ్లెవరైనా ఆయన మంచి వ్యక్తి అని చెబుతుంటారు. వైఎస్ జగన్ రాజకీయ జీవితం రెండు రకాలుగా చూడాల్సి ఉంటుంది. వైఎస్సార్ జీవించిన కాలంలో 2009లో జగన్ మొదటిసారిగా కడప ఎంపీగా ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడే అకాల మరణం చెందారు. అప్పటి నుంచి వైఎస్ జగన్ జీవితంలో ఎన్నో మలుపులు. జగన్ మొండి మనిషిగా పేరు పొందారు. పట్టుదల యువకుడు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలో ఉండగా, అత్యంత శక్తిమంతురాలైన సోనియాగాంధీని ధిక్కరించారు. కాంగ్రెస్‌ను వీడి 40 ఏళ్లలోపే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు.**

- తెలుగు న్యూస్ టైమ్స్

## సవాళ్లను అధిగమించి..

రాజకీయ ఉద్ధండులైన కాంగ్రెస్, టీడీపీ నాయకుల్ని ఎదురొడ్డి నిలిచారు. వీళ్లకు తోడు వైఎస్సార్ కుటుంబంపై విషం చిమ్మే ఎల్లో మీడియా అదనం. ఇంతమందితో పోరాటం చేయడం ఒక్క జగన్‌కే సాధ్యం. జగన్ రాజకీయ పంథాపై సొంత వాళ్లకు సైతం భిన్నాభిప్రాయాలున్నాయి. అయినప్పటికీ ఆయన పోరాట పటిమను తప్పు పట్టలేరు. ముఖ్యంగా రాజకీయ చాణక్యుడిగా పేరు పొందిన చంద్రబాబునాయుడు, అలాగే ఆయనకు రక్షణ కవచంగా నిలిచి, ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేసే ఎల్లో మీడియాతో యుద్ధం ఒకట్రెండు రోజులతో పోయేది కాదు. సుదీర్ఘ రాజకీయ పోరు. ఈ పోరులో ఏ మాత్రం అలసిపోయినా, రాజకీయ, మీడియా శత్రువులంతా కబలించి వేస్తారు. ఈ విషయం జగన్‌కు బాగా తెలుసు. అయినప్పటికీ ఆ యువనాయకుడు అలుపెరగకుండా నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారు. 2014లో మొదటిసారి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి, చిన్న వయసులోనే ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. జగన్‌కు ఏమీ తెలియదని, అసెంబ్లీలో ఆడుకోవచ్చని ప్రత్యర్థులు తక్కువ అంచనా వేశారు. అయితే వాళ్ల అంచనాలన్నీ తలకిందులయ్యేలా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించారు. ఆ తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ పాదయాత్ర చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల్ని నెరవేర్చడంతో నిజాయతీగా వ్యవహరించారు.

## 2024లో ఘోర పరాజయం

కార్యకర్తల్ని విస్మరించడం, ఇతర రంగాల్ని పెద్దగా పట్టించుకోకపోవడం, తాను నమ్మి అప్పగించిన బాధ్యతల్ని నిర్వర్తించడంలో కొందరు ఫెయిల్ కావడం, కర్ణుడి చావుకు అనేక కారణాలు అన్నట్టుగా 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం. ఇక రాజకీయంగా జగన్ పని అయిపోయిందని అందరూ అనుకున్నారు. కానీ జగన్ కాలాన్ని, జనాన్ని, దేవుణ్ని నమ్ముకున్న నాయకుడు. కూటమి ఆరు నెలల పాలన జగన్‌లో మళ్లీ అధికారంపై ధీమా పెంచింది. అందుకే ఆయన హుషారుగా కనిపిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత జనంలోకి రావడానికి సమరోత్సాహంతో సమాయత్తం అవుతున్నారు. 16 నెలల పాటు జైలు జీవితం, ఆ తర్వాత రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు జగన్‌ను రాటుదేల్చింది. అందుకే కష్టాలొస్తే, ఒక్కసారి తనను ఊహించుకోవాలని తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పదేపదే చెబుతుంటారు. నిజమే.. బహుశా దేశ చరిత్రలో జగన్‌లా దుష్ప్రచారాన్ని, కష్టాల్ని ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న మరో నాయకుడు లేరు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఆయన అడుగులు ముందుకే తప్ప, వెన్ను చూపి పారిపోయే స్వభావం కానేకాదు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. అవే గుణపాఠాలు నేర్పుతుంటాయి. జగన్ కూడా నేర్చుకుంటారు. ఇవాళ పుట్టిన రోజు జరుపుకుంటున్న జగన్‌కు శుభాకాంక్షలు. భవిష్యత్ జీవితం బాగుండాలని ఆకాంక్షిద్దాం.

## సంభల్‌లో కల్కి విష్ణు ఆలయాన్ని పరిశీలించిన ఏఎస్ఐ

**సంభల్:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభల్‌లో కల్కి విష్ణు ఆలయ ప్రాంగణంలోని పురాతన బావిని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం శనివారం పరిశీలించింది. దీనిపై ఆ ఆలయ పూజారి మహేంద్ర శర్మ ప్రసాద్ మాట్లాడుతూ.. "ఆలయాన్ని ఏఎస్ఐ బృందం సందర్శించడం మంచి నిర్ణయం. ఇక్కడి ఆలయ ప్రాంగణంలో ఓ బావి ఉంది. అందులో నీరు లేదు. సంభల్‌లో పుణ్యక్షేత్రాల గురించి పేర్కొన్న 'స్కంద' పురాణంలో ఈ బావి ప్రస్తావన కూడా ఉంది" అని ఆయన చెప్పారు. సంభల్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ వందన మిశ్ర మాట్లాడుతూ.. "కల్కి విష్ణు ఆలయాన్ని ఏఎస్ఐ బృందం సందర్శించింది. ఇక్కడ దాదాపు 15 నిమిషాలు ఉంది. ఇక్కడ పురాతనమైనదిగా చెబుతున్న ఓ బావి ఉంది. అది ఎన్ని సంవత్సరాల నాటిదో తెలియాల్సి ఉంది" అని పేర్కొన్నారు.

## విశాఖ రైల్వేస్టేషన్‌లో తప్పిన పెనుప్రమాదం



**విశాఖపట్నం** : విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో పెను ప్రమాదం తప్పింది. స్టేషన్‌కు వచ్చిన ఓ రైలు విద్యుత్ తీగలను ఈడ్చుకెళ్లింది. ఈ ఘటన ఆదివారం వేకువ జామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని తిరునెల్వేలి నుంచి పశ్చిమ్‌బెంగాల్‌లోని పురులియాకు వెళ్తున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22606) వేకువజామున 5.20 గంటలకు విశాఖపట్నం రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఇక్కడ రైలు ఇంజిన్‌ను మార్పు చేస్తారు. ఈ క్రమంలో తొలగించిన ఇంజిన్ ముందుకు వెళ్తూ పైన ఉన్న విద్యుత్ తీగలను కొంతదూరం వరకూ ఈడ్చుకెళ్లింది. గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. రైల్వే సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.

TELUGU NEWS TIMES
తెలుగు న్యూస్ టైమ్స్
జాతీయ దిన పత్రిక
ఆదివారం 22 డిసెంబరు 2024

# మన్యంలో పాగా!



- జనసేనాని నయా ప్లాన్
- ఏజెన్సీలో పట్టు కోసం పవన్ స్కెచ్
- గిరిజనులతో మమేకం
- వారికి అండగా ఉంటామని భరోసా
- ప్రతి రెండు నెలలకు ఓసారి ఏజెన్సీకి వస్తానని చెబుతున్న పవన్
- ప్రధానంగా వైసీపీకి దెబ్బకొట్టే యోచన
- ఇప్పటి వరకూ జగన్ కు అండగా ఉంటున్న గిరిజనులు

**అమరావతి** : రాష్ట్రంలో సొంతంగా బలం పెంచుకోవడానికి జనసేన చూస్తోంది. టీడీపీతో జట్టు కట్టి బీజేపీని కూడా చేర్చి కూటమిగా 2019లో జనసేన 21 సీట్లకు పోటీ చేసి, విజయాలు సాధించింది. అయితే, అధికారంలోకి వచ్చాక సొంతంగా బలపడాలన్న ఆలోచన జనసేనలో ఉంది. జనసేన తన విస్తరణకు ఎక్కడ అవకాశం ఉందో చూసుకుంటూ, ఆ దిశగా మెల్లగా అడుగులు వేస్తోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మన్యం ప్రజలు, గిరిజనుల మీద మొదటి నుంచి ప్రత్యేక దృష్టి ఉంది. 2018లో ఆయన ప్రజాపోరాట యాత్ర చేసినప్పుడు ఎక్కువగా మన్యం ప్రాంతాలలోనే పర్యటించారు. మన్యంలో జనసేనకు ఇతర పార్టీలతో పోలిస్తే 2019 ఎన్నికల్లో మంచి ఓట్లు వచ్చాయి. 2024లో ఏజెన్సీలోని పాలకొండ సీటును పొత్తు భాగంగా తీసుకుని గెలిచి, మన్యం ప్రాంతంలో తొలిసారి జెండా పాతిన జనసేన, ఇప్పుడు అక్కడ మరింత ఎదగాలన్న కాంక్షతో ఉన్నట్లు కనిపిస్తోంది.

**ఏజెన్సీ బాట..** అధికారంలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏజెన్సీ బాట పట్టారు. వాన కురుస్తున్నా పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. అల్లూరి జిల్లాలో కూడా పర్యటిస్తున్నారు. గిరిజనులతో మమేకం అయ్యి ధింసా నృత్యం చేస్తూ, తాను వారికి అండగా ఉంటానని మాట ఇచ్చారు. గిరిసీమలకు రోడ్లు వేస్తామని, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. తాను ఇక మీదట ప్రతి రెండు నెలలకు ఒకసారి ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి, వారి సమస్యలను తెలుసుకుని పూర్తిగా పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. పవన్ ఆలోచనలు చూస్తే, ఆయనకు ఈ ప్రాంతం మీద మక్కువ మాత్రమే కాకుండా వారిని అక్కున చేర్చుకుని, ఆ దిశగా జనసేన జెండాను మరింత చేరువ చేయాలన్న సంకల్పం ఉన్నట్లు తెలుస్తోంది.

**వైఎస్ఆర్సీపీకి మంచి పట్టు** : మన్యం వాసులు ఎవరినైనా ఆదరిస్తారు. వారి కోసం తపన పడే వారిని గుండెల్లో పెట్టుకుంటారు. ఏజెన్సీలో మొదట కాంగ్రెస్, ఆ తరువాత వైసీపీకి పట్టు ఉంది. ఇప్పుడు ఈ కొత్త ప్రాంతంలోకి వెళ్లి, జనసేనను పటిష్ఠం చేయాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఆయన వరుసగా అక్కడ పర్యటనలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే, గాజు గ్లాస్‌తో గిరిజనులు కనెక్ట్ కావడం విశేషం కాదని అంటున్నారు. ఒక విధంగా చూస్తే, వైసీపీకి బలమైన ప్రాంతాల మీద జనసేన ప్రత్యేకంగా దృష్టి పెట్టిందా అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది.

# సిఎం స్టాలిన్‌తో రచయిత వెంకటాచలపతి భేటి



**విల్లివాకం న్యూస్:** చరిత్రకారుడు మరియు రచయిత ఎ. ఐరా వెంకటాచలపతి రచించిన "తిరునెల్వేలి తిరుగుబాటు మరియు వవుసియుం 1908" అనే అధ్యయన గ్రంథానికి సాహిత్య అకాడమీ అవార్డును ప్రకటించారు. అనంతరం వెంకటాచలపతిని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభినందించారు. ఈ స్థితిలో సాహిత్య అకాడెమీ అవార్డును ప్రకటించడం పట్ల రచయిత వెంకటా చలపతి శనివారం క్యాంపు కార్యాలయంలో ఎం.కె.స్టాలిన్‌ను స్వయంగా కలుసుకుని అభినందించారు.

# నేడు దుర్గా స్రవంతి 'కథావాహిని' కార్యక్రమం

**విల్లివాకం న్యూస్:** దుర్గా స్రవంతి (సాంస్కృతిక విభాగం) దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ, చెన్నై, శ్రీమతి మాలతి చందూర్ జయంతి సందర్భంగా సమర్పించు కథావాహిని కార్యక్రమం ఈరోజు ఉదయం 11:00 గంటలకు చెన్నై మైలాపూర్, లజ్ చర్చి రోడ్డు లోని ఆంధ్ర మహిళా సభ హాలు వేదికగా జరగనుంది. శ్రీమతి మాలతి చందూర్ నవల 'భూమి పుత్రి' లోని పాత్ర 'దుర్గ' అనే అంశంపై వక్తగా విచ్చేయనున్న జలంధర చంద్రమోహన్ ప్రసంగించనున్నారు. ఈ కార్య క్రమానికి అందరినీ ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రేషన్ షాపుల్లో నాసిరకం సరుకులు కొనుగోలు చేయొద్దు



**గిండి న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం ఒక ప్రకటనలో 2022 పొంగల్ పండుగకు ముందు ఇతర రాష్ట్రాల్లోని కంపెనీల నుంచి నాసిరకం ఉత్పత్తులను కొనుగోలు చేసి రేషన్ కార్డుదారులందరికీ విక్రయించడం ద్వారా ప్రజల సొమ్మును వృధా చేయడం అవినీతికి ప్రధాన ఉదాహరణ. ఆ తరహాలో నాసిరకం కంపెనీల నుంచి రేషన్ షాపులకు పప్పులు, పామాయిల్ కొనుగోలు చేయాలని డీఎంకేను కోరింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.నాణ్యత తనిఖీలో ఉత్తీర్ణత సాధించని కంపెనీల నుంచి సరుకులు కొనుగోలు చేయడం, ప్రజలకు పంపిణీ చేస్తే ప్రజలకు నష్టం వాటిల్లుతుందనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయడం అవినీతిలో పరాకాష్ట. లాభం వస్తే ఏది కావాలంటే అది చేస్తామనడం అత్యంత గర్హనీయం.ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నాసిరకం ఉత్పత్తుల కొనుగోళ్లను నిలిపివేసి ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర అతలాకుతలం

**విశాఖపట్నం** : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనంతో ఉత్తరాంధ్రలో రెండు రోజులనుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పొలాల్లో కోసి ఉంచిన వరి పనలు తడిచిపోయి అన్నదాతలు కన్నీటిపర్యంతమవుతున్నారు. అల్ప పీడనం వాయుగుండంగా బలపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడనం వల్ల అనకాపల్లి, విజయనగరం, విశాఖ జిల్లాలలో కురుస్తున్న వర్షాలు రైతన్నను కోలుకోలేని దెబ్బతీశాయి. అనకాపల్లి జిల్లాలో 56,410 హెక్టార్లలో వరి సాగు చేయగా 21,142 హెక్టార్లలో కోతలు పూర్తయ్యాయి. 15,524 హెక్టార్లలో కోసిన పంటలను కుప్ప వేశారు. 3,038 హెక్టార్లలో రైతులు పనలను కోతలు కోసి ఆరబెట్టారు. వర్షాలకు ఈ పనలన్నీ తడిసి పోయాయి. కొండకర్ల-హరిపాలెం మధ్య రెండు వేల ఎకరాల్లో వరి వర్షాలకు దెబ్బతింది. విజయ నగరం జిల్లా పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో అత్యధికంగా



వరి సాగు చేశారు. కోతలు, నూర్పిళ్లు చేస్తుండగా వర్షాలు కంటిపై కునుకు లేకుండా చేశాయి. భోగాపురంలో జాతీయ రహదారికి ఆను కొని మూడెకరాలు కౌలుకు తీసుకుని వరి పండించిన రైతు నడుపూరి సీతప్పడు రెండ్రోజుల కిందట కోతలు కోసి కుప్ప పెట్టారు. ఇంతలో వర్షానికి పంట కొట్టుకుపోయింది. విశాఖ జిల్లాలోని పలు గ్రామాల్లోనూ పొలాలు వర్షార్పణమయ్యాయి.

# ఎన్నికల ఎలక్ట్రానిక్ రికార్డుల తనిఖీ కుదరదు

**ఢిల్లీ:** ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు.. ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా వివరణ ఇచ్చాయి. కొత్త సవరణతో ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు తనిఖీకి అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి. హరియాణా ఎన్నికలకు సంబంధించిన అన్ని రికార్డులను మహమ్మద్ ప్రాచా అనే వ్యక్తికి షేర్ చేయాలని ఇటీవల పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టు ఆదేశించింది. రూల్ 93 (2)లో పత్రాలు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ రికార్డులనే విభజన లేనందున అన్ని రికార్డులను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే దీనిని ఈసీ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు సవరణ చేసింది.

**ఈసీ ఎందుకు భయపడుతోంది: కాంగ్రెస్**

ఎన్నికల నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ.. అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.






## 29న కాపు సేవా సమితి 'సంక్రాంతి సంబరాలు'

**విల్లివాకం న్యూస్:** కాపు సేవా సమితి, చెన్నై ఆధ్వర్యంలో 'సంక్రాంతి సంబరాలు' ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి 3:00 గంటల వరకు జరగనున్నాయి. దీనికి చెన్నై, పెరంబూరులోగల డిఆర్ బిసిసిసి హయ్యర్ సెకండరీ స్కూలు ఆడిటోరియం వేదిక కానుంది. ఇందులో వంటల పోటీ, ముగ్గుల పోటీ, జానపద గేయాల పాటల పోటీలు జరగనున్నాయి. అలాగే ఇందులో కాపు సేవా సమితి 2025 నూతన సంవత్సర తెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించ నున్నారు. మరిన్ని వివరాలకు అధ్యక్షులు గూడ పాటి జగన్ మోహన్ రావు, సెల్: 9840814589, సెక్రటరీ పి.ఆర్ కేశవులు సెల్: 9790840088 నెంబర్లకు సంప్రదించవచ్చును.



వేలూరు జిల్లా సేనూరు గ్రామపంచాయతీలో ఆరోగ్యశాఖ ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని పంచాయతీ సర్పంచ్ శాంతి మణి ప్రారంభించగా ఉప సర్పంచ్ మంజుల సంతానం యూనియన్ కౌన్సిలర్ ప్రభు పంచాయతీ వార్డు సభ్యులు వెంకటేశం కార్యదర్శి నీలమేగం పాల్గొన్నారు (వేలూరు)



తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ జన్మదినం సందర్భంగా వేలూరు 27వ జిల్లా డీఎంకే, చెన్నై బోరూర్ రామచంద్ర హాస్పిటల్ మరియు వేలూరు డిస్ట్రిక్ట్ విజన్ లాస్ ప్రివెన్షన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. వేలూరు మున్సిపల్ కార్పొరేషన్ 2వ జోనల్ కమిటీ చైర్మన్ వీనస్ ఆర్.నరేంద్రన్ శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన వెంట కౌన్సిల్ సభ్యుడు చక్రవర్తి సతీష్‌కుమార్ బాచి, సర్కిల్ కార్యదర్శి పాల్గొన్నారు. (వేలూరు )

## ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం






**విల్లివాకం న్యూస్:** ఆల్ ఇండియా లినెస్ సేవా సంస్థ చెన్నై శక్తి భవాని జిల్లా శనివారం ఉదయం ఎస్ విఎస్ క్లబ్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అధ్యక్షురాలు లినెస్ ఫరిదా సెయింట్ మరియు డిస్ట్రిక్ట్ పాట్రన్ లినెస్ కళామ, లినెస్ రాధా రాణి ఆధ్వర్యంలో చాలా ఘనంగా జరిగింది. శక్తి భవాని జిల్లాలోని పామని క్లబ్ ద్వారా డిస్ట్రిక్ట్ ఫెలో మెంబర్‌గా గిరిజకు, లినెస్ డాక్టర్ ఏవి శివకుమారి రెండు అవార్డులను ఫరిదా మరియు కళామతి చేతుల మీదుగా అందుకున్నారు.

## కాంట్రాక్టు కార్మికుల భద్రతకు ప్రత్యేక కమిషన్ ద్వారా దర్యాప్తు అవసరం



**అన్నా నగర్ న్యూస్ :** మెట్టూరు పాత థర్మల్ పవర్ స్టేషన్‌లో 210 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో 4 యూనిట్లు పని చేస్తున్నాయి. ఇందులో 3వ యూనిట్‌కు కన్వేయర్ బెల్ట్ ద్వారా బొగ్గును పంపించి, గ్రైండింగ్‌కు ముందు సేకరించే 'బంకర్ టాప్' ప్రాంతం నేలమట్టానికి 100 అడుగుల ఎత్తులో ఉంది. శుక్రవారం సాయంత్రం అనుకోకుండా బంకర్ టాప్ నిర్మాణం కూలిపోయి, 350 టన్నుల బొగ్గు కుప్పగా పడింది. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయి, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. డీఎండీకె ప్రధాన కార్యదర్శి ప్రేమలత విజయకాంత్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఈ ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని, కాంట్రాక్టు కార్మికులకు భద్రతా పరికరాలు అందజేయడంలో లోపాలు ఉన్నాయని ఆరోపించారు. అంతే కాకుండా, అధిక అవినీతి కారణంగా ఈ ప్రమాదాలు తరచూ జరుగుతు న్నాయని, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల భద్రతా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## జానపద గాయకురాలి జాడ ఒక సినిమా పాటతో మార్మోగిన ప్రశంసలు



**కోడంబాక్కం న్యూస్:** ప్రముఖ హీరో అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'పుష్ప' చిత్రంలో "ఊ అంటావా మావా... ఉహూ అంటావా" పాటతో నూతన గాయని ఇంద్రావతి చౌహాన్‌ను పరిచయం చేసిన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, 'పుష్ప 2' లో మరో కొత్త గాయనికి అవకాశం ఇచ్చారు.

ఈ సారిగా దాస లక్ష్మి అనే గాయని పాటల ప్రియులను తన గొంతుతో మంత్రముగ్ధుల్ని చేసింది. 'పుష్ప 2' లోని "వస్తుండాయి పీలింగ్స్" అనే పాట ఆమె పాటల ప్రపంచంలో ఒక చరిత్ర సృష్టించింది. దాస లక్ష్మి తెలంగాణలోని నిర్మల్ జిల్లా, ముథోల్ మండలం గన్నోర గ్రామానికి చెందినవారు.

చిన్ననాటి నుంచి ఆమె తల్లి జయశీల పాడే మరాఠీ కీర్తనలను అనుకరిస్తూ తెలుగులో జానపద పాటలు పాడడం ప్రారంభించింది. ఆమె ప్రతిభను గుర్తించిన గ్రామస్థుడు దిగంబర్ సంగీతం మీద మెళకువలు నేర్పించాడు. జానపద గీతాలను పాడుతూ వివిధ ప్రదర్శనల ద్వారా దాస లక్ష్మి అందరి మనసులు గెలుచుకుంది.

యూట్యూబ్‌లో ఆమె పాడిన 700కి పైగా జానపద పాటలు సంగీత ప్రియులను ఆకర్షించాయి. ఈ ప్రభావంతోనే దేవిశ్రీ ప్రసాద్ ఆమెను 'పుష్ప 2' లో అవకాశం కల్పించారు. ఆమె పాడిన "వస్తుండాయి పీలింగ్స్" పాట రికార్డుల స్థాయిలో వైరల్ అవ్వడంతో దాస లక్ష్మి పేరు తెలుగునాట మార్మోగుతోంది.

ఈ పాట విజయం దాస లక్ష్మికి మాత్రమే కాకుండా, ఆమె ఊరికి గర్వకారణం అయింది. నిర్మల్ జిల్లా ప్రముఖులు ఆమె ప్రతిభకు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## మూడు పుస్తకాలను ఆవిష్కరించిన జీకే వాసన్

**విల్లివాకం న్యూస్:** చెన్నై, సిఐటి నగర్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో మూడు పుస్తకాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జికే వాసన్ ఆవిష్కరించారు. సిఐటి నగర్ కవికో ఆడిటోరియం ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచింది. టిఎంసి ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రాజాంనాదన్ ఈ పుస్తకాలను రచించారు. ఈ పుస్తకాలను మాజీ న్యాయమూర్తి పి జ్యోతిమణి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ కళాశాల రిజిస్ట్రార్ పిఎస్ అబ్దుల్ రెహమాన్, క్రిసెంట్ న్యాయ పాఠశాల ప్రొఫెసర్ రాజా, అరిమా సంఘం అధ్యక్షుడు, టిఎంసి ప్రధాన కార్యదర్శి జి ఆర్ వెంకటేష్, లయన్ రఘు, పార్థసారథి మోహన సుందరం మదివానన్, తండ్లం రవి పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం హత్య కేసు: తండ్రికి 14 ఏళ్ల జైలు శిక్ష



**అన్నా నగర్ న్యూస్:** తారాపురం కోర్టు ఇటీవల, ప్రేమ వివాహం నేపథ్యంలో హత్యకు పాల్పడిన నటరాజ్ (55) అనే వ్యక్తికి 14 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసు తమిళనాడు, తిరుపూర్ జిల్లా, కంగాయం తాలూకాలో చోటు చేసుకుంది. నటరాజ్ కుమార్తె తన స్నేహితుడు తంగరాజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ విషయం పట్ల ఆగ్రహించిన నటరాజ్, 2014లో తంగరాజ్ తండ్రి కుమారస్వామిపై కొడవలితో దాడి చేశారు. చికిత్స పొందుతూ కుమారస్వామి మృతి చెందారు. కేసు విచారణలో న్యాయమూర్తి నటరాజ్‌ను హత్యకు దోషిగా తేల్చి, 14 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.6,000 జరిమానా విధించారు. తీర్పు ప్రకారం, నటరాజ్‌ను కోయంబత్తూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

With best compliments from
Rtn, J.S.K. Naidu
Proprietor
9840066772



NATIONAL INDUSTRIAL SECURITY AGENCY
Specialized in security services

The best & Reliable Security Services for
Institutions
Industries
Commercial Offices
Apartments
Bungalows
Hospitals
Banks
Bouncer Ceremonial Functions & Events



SECURITY SERVICES (P) LTD
Specialized in investigation of



Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees

No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15





# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విల్లివాకం న్యూస్: తమిళనాడు వైఎస్ఆర్సిపి సేవాదళ్ ఆధ్వర్యంలో చెన్నైలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సేవాదళ్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో వేర్వేరు ప్రాంతాలలో ఈ వేడుకలు జరిగాయి. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, కళాశాల, పాఠశాల విద్యార్థులు ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. వ్యాసర్పాడి డాన్ బాస్కో ఆర్ఫనేజ్ స్కూలులో విద్యార్థులకు చాక్లెట్లు, కేక్‌లతో పాటు మధ్యాహ్నం బిర్యాని పొట్లాలు అందజేశారు. సాయంత్రం 4:00 గంటల సమయంలో పూందమల్లి, విజిపి క్వీన్స్ టౌన్ సమీపానగల తండలంలో జగనన్నకు కేక్ కటింగ్ వేడుకలు జరిగాయి. ఇందులో వివిధ కళాశాలలకు చెందిన అనేక మంది విద్యార్థులు పాల్గొని జగన్ అన్నకు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంతోషంగా జరుపుకున్నారు. అలాగే అంబత్తూరు టెండర్ కేర్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహారం పొట్లాలను అందజేశారు. ఇందులో జనరల్ సెక్రటరీ సూర్యా రెడ్డి, అధికార ప్రతినిధులు సాయి సింహారెడ్డి, కృత్తిక, శరవనన్, ప్రకాష్, భాను, రెడ్డి శేఖర్, నరేన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గురవయ్య, వెంకట కృష్ణారెడ్డి, సంపత్ కుమార్, భాస్కర్ రెడ్డి, సాదిక్ తో పాటు సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# బీమాపై నిర్ణయం మళ్లీ వాయిదా



**ఢిల్లీ** : జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ తొలగింపు సహా పలు అంశాలే ఎజెండాగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ప్రారంభమైంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 55వ కౌన్సిల్ సమావేశానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ వేదికైంది. పలు వస్తువులపై రేట్ల హేతుబద్ధీకరణ, శ్లాబుల మార్పు వంటి అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అయితే, జీవిత బీమా, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తొలగింపు అంశాన్ని మండలి మరోసారి వాయిదా వేసింది. మరింత పరిశీలన అవసరం అని మండలి అభిప్రాయపడినట్లు తెలిసింది. ఆరోగ్య బీమా, టర్మ్ జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని మినహాయించాలని పాలసీదారులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. దీనిపై ఏర్పాటైన మంత్రుల బృందం నవంబర్‌లో సమావేశమై చర్చించింది. జీఎస్టీ తొలగించేందుకు నిర్ణయించింది. టర్మ్ పాలసీలు సహా పెద్దలు తీసుకున్న ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేసేందుకు మంత్రుల బృందం సుముఖత వ్యక్తం చేసింది. సాధారణ వ్యక్తులు తీసుకునే రూ.5 లక్షలలోపు ఆరోగ్య బీమా పాలసీలపైనా జీఎస్టీని మినహాయించాలని, రూ.5 లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలకు ప్రస్తుత 18 శాతం జీఎస్టీని కొనసాగించాలని నిర్ణయించింది. దీనిపై ఆరంభంలోనే చర్చించిన కౌన్సిల్.. ఈ అంశాన్ని వాయిదా వేసింది. మరింత లోతైన చర్చ అవసరమని పలువురు సభ్యు లు అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఈ నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు మంత్రుల బృందానికి నేతృత్వం వహించిన బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి తెలిపారు. దీంతో సామాన్యులకు మరోసారి నిరాశే ఎదురైంది.

## ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా పరందూరు విమానాశ్రయం నిర్మిస్తాం



**అన్నానగర్ న్యూస్:** కాంచీపురం జిల్లా శ్రీపెరంబుదూర్ సమీపంలోని మంబాక్కం ప్రాంతంలోని చిప్‌గట్‌లో శనివారం లక్ష మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి టి.ఆర్.పి.రాజా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి టి.ఆర్.పి.రాజా.... పరందూరు విమానాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా త్వరలో విమానాశ్రయాన్ని నిర్మిస్తామన్నారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియను పూర్తి చేసిందని, కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు.




# బెనిఫిట్ షోలు బంద్.. టికెట్ రేట్ల పెంపు అసలే లేదు : సీఎం

సంధ్యా థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా స్పందించారు. అసెంబ్లీలో ఈ ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా బెనిఫిట్ షోలు, సినిమా టిక్కెట్ల ధరలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సినిమా బెనిఫిట్ షోలు ఉండవని, సినిమా ధరలు కూడా పెంచమని అసెంబ్లీలో ప్రకటించారు. సంధ్యా థియేటర్ ఘటనపై అసెంబ్లీలో చర్చకు లేవనెత్తిన సీఎం రేవంత్ రెడ్డి ..అనుమతి లేకున్నా సినీ హీరోలు అక్కడికి వచ్చారు.. వద్దని పోలీసులు వారించినా హీరో అక్కడికి వచ్చారు. సినీ హీరో రావడంతో ఒక్కసారిగా క్రౌడ్ పెరిగింది..వేలసంఖ్యలో అభిమానులు రావడంతో కంట్రోల్ చేయడం కష్టమైందన్నారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయింది. ఆమె కొడుకు గత 20 రోజులుగా కోమాలో ఉన్నాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపై సినిమా బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు ఉండదు.. నేను అధికారంలో ఉన్నంత వరకు అనుమతి ఇవ్వను అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా వాళ్లు వ్యాపారం చేసుకోండి.. ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోం అని హెచ్చరించారు. ఈ కేసులో ప్రత్యక్ష, పరోక్ష బాధితులపై కేసులు పెట్టాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఘటన సమయంలో తల్లి చనిపోయి, కొడుకు చావు బతుకుల్లో ఉంటే హీరో అల్లు అర్జున్ పట్టించుకోకుండా సినిమా చూసుకుంటూ అక్కడే ఉన్నాడు.. చివరికి డీసీపీ వచ్చి అరెస్ట్ చేస్తామని చెబితే అప్పుడు అక్కడినుంచి వెళ్లిపోయాడు. సినిమా థియేటర్ సిబ్బంది హీరో దగ్గరికి పోలీసులను వెళ్లనివ్వలేదు.. 11రోజుల తర్వాత హీరో దగ్గరికి పోలీసులు వెళితే దురుసుగా ప్రవర్తించారు. తల్లి చనిపోయి బాలుడు బ్రెయిన్ డెడ్ అయితే సినిమా వాళ్లు ఎవరూ పరామర్శకువెళ్లలేదని అన్నారు. సినిమావాళ్లు ఇన్సెంటివ్స్ కావాలంటే తీసుకోండి.. ప్రివిలైజ్ కావాలంటే కుదరదు.. ఇకనుంచి టికెట్ ధరల పెంపు, బెనిఫఇట్ షోలకు అనుమతి ఉండదు.. నేను సీఎంగా ఉన్నంత వరకు అనుమతివ్వను.. నేను ఈ కుర్చిలో ఉన్నంత వరకు మీ ఆటలు సాగనివ్వను. సినిమా వాళ్లంటే పోనీ,. రాజకీయ నాయకులు కూడా ఇష్టం వచ్చినట్టు నాపై విమర్శలు చేశారు.

